పాఠశాలల్లో బోనాల పండుగ

- వివిధ వేషధారణల్లో ఆకట్టుకున్న విద్యార్థులు

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బోనాల పండుగను శనివారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు బోనాల పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం పలు పాఠశాలల్లో నిర్వహించిన విద్యార్థుల వేషధారణ, బోనాల నృత్యాలు ఆకట్టుకున్నాయి.


వేల్పూర్ మండలం కుకునూర్ హైస్కూల్‌లో బోనాలతో విద్యార్థులు


నందిపేటలో నృత్యం చేస్తున్న లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు


పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో..


లోటస్ పాఠశాలలో..


వివిధ వేషధారణల్లో ప్రొబెల్ స్కూల్ విద్యార్థులు


బాల్కొండలో నవీన్ పబ్లిక్ పాఠశాలలో..


సాలూరలోని వాగ్దేవి పాఠశాలలో..

క్లుప్తంగా

అంగన్‌వాడీల తనిఖీ



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ రాజు శనివారం తనిఖీ చేశారు. కురుస్తున్న వర్షాలకు పిల్లలకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున అంగన్‌వాడీ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని టీచర్లకు సూచించారు. అనంతరం విద్యార్థులకు అందిస్తున్న పోషక పదార్థాలను పరిశీలించారు. శానిటరీ ఎస్సై గజానంద్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ పూర్ణమౌళి, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

రెండు పాఠశాలల్లో..

పెర్కిట్: ఆర్మూర్ మండలం అంకాపూర్‌తో పాటు పట్టణంలోని కమలా నెహ్రూ కాలనీలో ఉన్న ప్రైమరీ పాఠశాలలను ఎంఈవో రాజగంగారాం శనివారం తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులతో ప్రార్థన చేయించారు. అనంతరం తరగతి గదుల్లో ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. ఆయన వెంట హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

విజయమే లక్ష్యంగా పని చేయాలి

పెర్కిట్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బీఆర్ శివ ప్రసాద్ అన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశానికి శివ ప్రసాద్ హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో కొత్తూర్ గిరీష్, ప్రశయ్‌తేజ్, యాదగిరి, శ్రీకాంత్, రమేశ్, మహేశ్, రాంరెడ్డి, మల్లయ్య, అరుణ్, విజయ్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకం అందరి బాధ్యత



భీమ్‌గల్: మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ఎంపీడీవో సంతోష్ కుమార్ అన్నారు. వనమహోత్సవంలో భాగంగా మండలంలోని దేవన్‌పల్లి, పురాణిపేట్ గ్రామాల్లో చేపడుతున్న మొక్కల పెంపకాన్ని ఎంపీడీవో శనివారం పరిశీలించారు. ఏపీవో నర్సయ్య, జీపీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు.

వార్డుల్లో మొక్కల పంపిణీ



భీమ్‌గల్: వనమహోత్సవంలో భాగంగా పట్టణ కేంద్రంలోని 6, 7, 8, 10వ వార్డుల్లో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. వన మహోత్సవంలో ప్రజలు పాల్గొని మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సీహెచ్ గంగాధర్, సతీశ్ గౌడ్, తుమ్మ భూదేవి, ముత్తెన్న, ఖైరున్నీస బేగం, అబ్దుల్ రజాక్, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయించాలి



డొంకేశ్వర్: అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయించాలని మండల ప్రత్యేకాధికారి జగన్నాథచారి ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మండలంలోని దత్తాపూర్, మారంపల్లి, గంగాసముందర్ గ్రామాల్లో శనివారం పర్యటించారు. దత్తాపూర్ పల్లె ప్రకృతివనాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మారంపల్లిలో మొక్కలు నాటారు. గంగాసముందర్‌లో మురికికాలువను పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు.

వ్యాధులపై అవగాహన

నందిపేట్: మండల పరిషత్ కార్యాలయంలో వర్షాకాలం వ్యాధులు వ్యాపించే అంశంపై శనివారం అవగాహన సదస్సులు నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి జగన్నాథ చారి, డాక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ.. గ్రామాల్లో పరిశుభ్రతపై తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో ఈసీసీఈ డే


వడ్యాట్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పిస్తున్న సీడీపీవో

మోర్తాడ్/ బాల్కొండ: మోర్తాడ్ మండలంలోని వడ్యాట్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సీడీపీవో స్వర్ణలత హాజరై మాట్లాడారు. విద్యార్థుల కోసం పోర్ట్‌పోలియో అనే కొత్త బ్యాగు వచ్చిందని, పిల్లలు ఏమి నేర్చుకుంటున్నారో ప్రతి నాలుగో శనివారం వారి తల్లులకు వివరిస్తామని ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో ఏసీడీపీ జ్ఞానేశ్వరి, సూపర్‌వైజర్ ఉషారాణి, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు కవిత, శోభ, ఏఎన్‌ఎం విజయలక్ష్మి, ఆశావర్కర్ మమత తదితరులు పాల్గొన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో ప్రతి నెల నాలుగో శనివారం అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే ఈసీసీఈ డేను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు డ్రాయింగ్, స్వచ్ఛ డ్రాయింగ్, రన్నింగ్ బ్లాక్ బోర్డు ఉపయోగాల గురించి సీడీపీవో జ్యోతి వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంను నియమించాలి

వర్ని(మోస్రా): మోస్రా మండలంలోని గోవూర్ ప్రాథమిక పాఠశాలకు హెచ్‌ఎంను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ యువకులు ఎంఈవో నాగనాథ్‌కు గోవూర్ జెడ్పీ ఉన్నత పాఠశాల వద్ద శనివారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గోవూర్ హై స్కూల్ మాజీ చైర్మన్ నన్నేసాబ్, విద్యార్థుల తల్లిదండ్రులు సత్యనారాయణ, గంగాప్రసాద్, నర్సయ్య, సాబేర్, ప్రకాశ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

మాక్లూర్: మండలంలోని కేజీబీవీలో పది మంది విద్యార్థులకు, కొండూర్ కేజీబీవీలో చదువుతున్న తల్లిదండ్రులు లేని ఆరుగురు విద్యార్థులకు శ్రీలక్ష్మీ చేయూత సమితి సభ్యులు దుస్తులను శనివారం పంపిణీ చేశారు. సమితి అధ్యక్షుడు వంగల రమణాచారి, లక్ష్మణ్, శ్యామ్, రవీందర్, పూర్ణచందర్, రమేశ్, దేవేందర్, చంద్రశేఖర్, మహేశ్, రాందాస్, నరహరి, లింగం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ఆర్మూర్: పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ నవనాథపురం ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకొని విద్యార్థులకు శనివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు చెరుకు పృథ్వీరాజ్, మేక శ్రీకాంత్, హెచ్‌ఎం చలం, ప్రాజెక్ట్ చైర్మన్ కొంగి మనోహర్, కోప్రాజెక్ట్ చైర్మన్ ఉదయ్, అంబల్ల తిరుపతి, సభ్యులు చెన్న రవికుమార్, బైరి శ్రీధర్, శశిధర్‌రెడ్డి, లోచర్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హలాల్ నిషేధించడం హర్షణీయం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని గ్రామదేవతల వద్ద హలాల్‌ను నిషేధిస్తూ సర్వసమాజ్ అధ్యక్షుడు ఆకుల రాజు తీసుకున్న నిర్ణయం హర్షణీయమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్ కుమార్ అన్నారు. అనంతరం రాజును సన్మానించారు. పులి యుగందర్, దొండి ప్రకాశ్, బాసెట్టి రాజ్‌కుమార్, దక్షిణమూర్తి, పీర్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

బోధన్: స్వచ్ఛంద సంస్థ వర్ల్డ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలోని శక్కర్‌నగర్‌లో ఉన్న మధుమలాంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బోధన్ మండలంలోని కల్దుర్కి జడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు కౌమార దశలో వచ్చే మార్పులపై అవగాహన కల్పించారు. సంస్థ కమ్యూనిటీ కో–ఆర్డినేటర్లు కూర చంద్రశేఖర్, రజిత, హెచ్‌ఎంలు నరేందర్, నాగయ్య, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థికసాయం

పెర్కిట్: జిల్లా కేంద్రానికి చెందిన అథ్లెటిక్ క్రీడాకారుడు అజయ్‌కు ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ సభ్యులు శనివారం రూ.20 వేల ఆర్థికసాయాన్ని మామిడిపల్లిలో శనివా రం అందజేశారు. కార్యక్రమంలో నలంద స్కూల్ యాజమాన్యం లక్కారం ప్రసాద్, లక్కారం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి..

వేల్పూర్: బాల్కొండలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని సన వైద్యం కోసం వేల్పూర్ మండలం జాన్కంపేట్‌కు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు శనివారం రూ. 10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు జేమ్స్ గంగారెడ్డి, నోవా, నరేశ్, జ్యోతికుమార్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హేమలత పాల్గొన్నారు.

రాయల చంద్రశేఖర్ ఆశయాలు కొనసాగిద్దాం

ఆర్మూర్: రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగిద్దామని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వి ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, దేవారాం, ముత్తెన్న, రమేశ్, సురేష్, సత్తెక్క, రాజేశ్వర్, ఎ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సంతాప సభ పోస్టర్ల ఆవిష్కరణ

బోధన్/ నవీపేట: సీపీఐఎంఎల్ మాస్‌లైన్ కేంద్ర కంట్రోల్ కమిటీ చైర్మన్ రాయల చంద్రశేఖర్ సంతాప సభను ఖమ్మంలో ఆదివారం నిర్వహించనున్నట్లు బోధన్, నవీపేట నాయకులు పేర్కొన్నారు. సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో బోధన్ నాయకులు మల్లేశ్, గుమ్ముల గంగాధర్, నాగన్న, రాజేశ్వర్, పడాల శంకర్, నవీపేటలో నాయకులు నరేందర్, రాజేశ్వర్, సాయారెడ్డి, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

అంతర్‌పాఠశాలల క్రీడల నిర్వహణ వేదిక బాల్కొండ



బాల్కొండ: ఉమ్మడి బాల్కొండ మండల అంతర్ పాఠశాలల క్రీడల నిర్వహణకు వేదికగా మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానాన్ని ఎంపిక చేసినట్లు ఎంఈవో రాజేశ్వర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఉమ్మడి బాల్కొండ మండల ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల హెచ్‌ఎంలతో క్రీడల నిర్వహణ సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. క్రీడలను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. అనంతరం పదోన్నతిపై వచ్చిన పీడీలను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, పీడీలు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

అడ్డుకట్ట తొలగింపు



బాల్కొండ: ఎస్సారెస్పీ నుంచి నీటి సరఫరా చేసే లక్ష్మీకాలువలో ముప్కాల్ మండలం నల్లూర్ శివారులో సైఫన్ నిర్మాణానికి అడ్డుకట్ట వేశారు. ఆ అడ్డుకట్టను శనివారం పొక్లయిన్‌తో తొలగించారు. ప్రాజెక్ట్‌లోకి ఎగువ ప్రాంతాల నుంచి నీరు వచ్చి చేరుతుండటంతో కాలువల ద్వారా నీటి విడుదల చేపట్టే అవకాశం ఉండటంతో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టికట్టను తొలగించారు.

జీపీ కార్యదర్శిగా బాధ్యతల స్వీకరణ

రుద్రూర్: మండలంలోని చిక్కడపల్లి జీపీ కార్యదర్శిగా గౌస్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కార్యదర్శిగా విధులు నిర్వర్తించిన రాధిక బదిలీపై వర్ని మండలం అఫందిఫారంకు వెళ్లారు. గౌస్ సిద్దాపూర్ జీపీ నుంచి బదిలీపై చిక్కడపల్లికి వచ్చారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భీమ్‌గల్: మండల సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఆదివారం మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు శనివారం పేర్కొన్నారు. మండలంలోని బడాభీమ్‌గల్, గోన్‌గొప్పుల, సికింద్రపూర్, పల్లికొండ, తాళ్లపల్లి, బెజ్జోరా, పిప్రి, జక్రాన్‌పల్లితో పాటు వేల్పూర్ మండలంలోని వేల్పూర్, మోతె, పచ్చలనడ్కుడ, జాన్కంపేట్, జక్రాన్‌పల్లి మండలంలోని తొర్లికొండ, కలిగోట్, కొలిప్యాక్, సిరికొండ మండలంలోని రేకులపల్లి, ధర్పల్లి మండలంలోని దుబ్బాక సబ్‌స్టేషన్‌లలో విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. విషయాన్ని వినియోగదారులు గ్రహించి సహకరించాలని కోరారు.

ముప్పు పొంచి ఉన్నా పట్టించుకోరా?

- సాలంపాడ్ క్యాంప్‌లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్


ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

బోధన్: సాలూర మండలంలోని సాలంపాడ్ క్యాంప్ గ్రామ మెయిన్ రోడ్డు అంచున ఉన్న 11 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లిన రెండు దేవుడి ఆవులు గతంలో మృతిచెందాయని గ్రామస్తులు తెలిపారు. ప్రస్తుతం ఉన్న చోటు మరో చోటుకి తరలించాలని గ్రామస్తులు అధికారులకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతోంది. సమస్యను స్థానిక లైన్‌మన్ నారాయణ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను వేరే చోటుకు మార్పు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్..


ఏర్గట్లలో మాట్లాడుతున్న అధికారులు


కమ్మర్‌పల్లిలో ప్రచార పత్రాలను ప్రదర్శిస్తున్న అధికారులు

మోర్తాడ్/ కమ్మర్‌పల్లి: ఏర్గట్ల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఆవిష్కరణలు, ఆలోచనలు ఉన్న ఎవరైనా ఇన్నోవేటర్ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు జిల్లా కో ఆర్డినేటర్ సందీప్‌రాజ్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో శివకృష్ణ, ఎంపీవో శివచరణ్, ఐకేపీ సీసీలు ఏఎన్‌ఎం, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఎఫ్‌ఏలు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించడమే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని కమ్మర్‌పల్లి ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఇన్నోవేషన్ సెల్ కోఆర్డినేటర్ సందీప్‌రాజ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఇన్నోవేషన్‌పై అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రజలకు, రైతులకు విద్యార్థులకు ఉపయోగపడే నూతన ఆవిష్కరణలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడమే లక్ష్యంగా ఇన్నోవేషన్ సెల్‌ను ఏర్పాటు చేసిందని అన్నారు. దీనికోసం ప్రభుత్వం వెబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేసిందని అన్ని జీపీ కార్యాలయాల్లో సంబంధిత వాల్ పేపర్స్ ఏర్పాటు చేసేలా కార్యదర్శులకు గోడప్రతులు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే అప్లికేషన్ వస్తుందని ఈ అప్లికేషన్‌లో గ్రామస్తులు కనిపెట్టిన ఆవిష్కరణ ఫోటోలు రెండు నిమిషాల వీడియోను అప్లోడ్ చేయవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలన్నారు. తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీవో సదాశివ్, ఏపీఎం గంగాధర్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కంట్రోల్ రూం ఏర్పాటు

బోధన్‌టౌన్: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వర్షాల వల్ల తలెత్తే సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ శంకర్ శనివారం తెలిపారు. బల్దియా పరిధిలోని 38 వార్డులకు ఇన్‌చార్జిలను ఏర్పాటు చేశామని సమస్యలు ఉంటే వారి నంబర్లకు ఫోన్ చేసి సమస్యలు తెలపాలన్నారు.

వార్డులు	ఇన్‌చార్జి	సెల్ నంబర్
3, 4, 22, 23	మహమూద్	99494 49107
5, 6, 7, 8	రాజలింగం	95535 84524
9, 10, 11, 12, 25	కిశోర్	63035 37590
13, 14, 26, 27	గ్యాబ్రియేల్	95501 13220
15, 16, 17, 30	గంగారాం	99123 63448
18, 31, 32, 33	జనార్దన్	93467 97676
28, 29, 37, 38	అవినాశ్	70958 73058
1, 24, 34, 35, 36	గోపికుమార్	83283 71482
2, 19, 20, 21	లక్ష్మి	96520 032112

బకాయి వేతనాలు చెల్లించాలి

బోధన్: నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్(ఎన్డీఎస్ఎల్) లేఆఫ్ కాలం నాటి నుంచి ఇప్పటి వరకు కార్మికుల బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని షుగర్ ఫ్యాక్టరీ కార్మిక సంఘాల ప్రతినిధులు కోరారు. శనివారం పట్టణంలోని షుగర్ ఫ్యాక్టరీ గేట్ ఎదుట తమ సమస్యలపై చర్చించేందుకు సమావేశం నిర్వహించారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద ఫ్యాక్టరీగా గుర్తింపు పొందిన బోధన్ ఫ్యాక్టరీని తొలుత ప్రారంభించాలని కోరారు. నాయకులు రవి శంకర్ గౌడ్, బాలక్రిష్ణ, సత్యనారాయణ, శ్రీనివాస్,పోల్క స్వా మి, శ్రీధర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇళ్లు

రుద్రూర్: పొతంగల్ మండలంలో వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి ఆరు ఇళ్లు కూలినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. జల్లాపల్లి, జల్లాపల్లి ఫారం, కల్లూర్, హెగ్డోలి గ్రామాల్లో ఒక్కొక్కటి, కారేగాంలో రెండు ఇళ్లు కూలినట్లు పేర్కొన్నారు.

ఘనంగా మరిగమ్మ పండుగ

బోధన్ టౌన్: పట్టణంలోని అంబేద్కర్ కాలనీ, రాకాసీపేట్, పాత బోధన్ ప్రాంతాల్లో శనివారం మరిగమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో భక్తులు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచాలి


కేజీబీవీలో వంటగదిని పరిశీలిస్తున్న అధికారిణి

బాల్కొండ: సీజనల్ వ్యాధులు ప్రబలకుండ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మండల వైద్యాధికారిణి స్రవంతి సూచించారు. మండల కేంద్రంలోని కేజీబీవీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎంజేపీటీ పాఠశాలలను శనివారం పరిశీలించారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలల్లో వంట గదులు, మూత్రశాలలను పరిశీలించారు. హెల్త్ ఎడ్యుకేటర్ మురళి, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – గల్లీ గ్యాంగ్‌స్టార్ (తెలుగు) - 12.40, పురుషోత్తముడు - 4.00, 7.10, ఆపరేషన్ రావణ్ (తెలుగు) - 10.20
స్క్రీన్-2 – డెడ్‌పూల్ 3డీ (తెలుగు)- 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-3 – రాయన్ (తెలుగు) - 01.00, 4.10, 7.20, 10.30
స్క్రీన్-4 – రాయన్ (తెలుగు) - 11.20, కల్కి 2898 ఏడీ (తెలుగు) - 2.30, 6.15, 10.00

సంక్షిప్తం

బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

బోధన్: రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశ బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేశ్ శనివారం అన్నారు. నాయకులు ఓంప్రసాద్, సాయి, అవేస్ పాల్గొన్నారు.

బాధితులకు చెక్కుల పంపిణీ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జిరాయత్‌నగర్‌లో ఉన్న విద్యుత్‌కార్యాలయంలో శనివారం ఏడీఈ శ్రీధర్ పలువురు బాధితులకు నష్టపరిహారం చెక్కులను అందజేశారు. మే 9న విద్యుదాఘాతంతో రెండు గేదెలు మృతిచెందాయి. బాధితులకు రూ. 40వేల చెక్కులను అందజేశారు.

పోస్టర్ల ఆవిష్కరణ

మోర్తాడ్: ఏర్గట్ల ఉన్నత పాఠశాలలో బాల సాహిత్య సృజనాత్మకత కార్యశాల పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పత్తిపాక ఫౌండేషన్, గరిపెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం, తెలుగు సాహిత్యపరంగా అభివృద్ధి చేయడానికి కార్యశాలను ఏర్పాట్లు చేశారని హెచ్‌ఎం కృష్ణాచారి తెలిపారు. తెలుగు పండిత్ ప్రవీణ్ శర్మ, ఉపాధ్యాయులు మునీరొద్దీన్, శ్రీనివాస్, రాజనర్సయ్య పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో సన్మానం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో రోటరీ క్లబ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిని శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు రజనీశ్ కిరాడ్, రాస ఆనంద్, పిట్ల శశిధర్, ఫాస్ట్ ఎన్‌పీ హనుమంత్ రెడ్డి, మోత్కూర్ లింగాగౌడ్, కాంతి గంగారెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ మేనేజర్‌కు..

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ఆర్టీసీ డిపోలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మేనేజర్ రవికుమార్‌ను డిపో ప్యాసింజర్ గైడ్ ఉద్యోగులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. సభ్యులు జనార్దన్‌గౌడ్, దేవరాజ్, బాల్‌రాజ్, రాజేందర్, యూసుప్, శివ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ ఎంపీడీవోగా బాల గంగాధర్

బోధన్‌రూరల్: బోధన్ ఎంపీడీవోగా జి బాల గంగాధర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల నిర్వహించిన బదిలీల్లో ఇది వరకు పనిచేసిన వెంకటేశ్ జాదవ్ రెంజల్‌కు బదిలీకాగా ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం నుంచి బాల గంగాధర్ బదిలీపై వచ్చారు.

గ్రామాల్లో డీపీవో పర్యటన

బోధన్‌రూరల్: మండలంలోని బర్దీపూర్, లంగ్డాపూర్ గ్రామాల్లో డీపీవో, బోధన్ మండల ప్రత్యేకాధికారి తరుణ్‌కుమార్ శనివారం పర్యటించి తనిఖీలు నిర్వహించారు. పలు అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంపీడీవో బాల గంగాధర్, ఎంపీవో మధుకర్, ఏపీవో హేమలత, జీపీ కార్యదర్శి సుగుణ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాల్కొండ/ నందిపేట్: బాల్కొండ మండలంలోని నాగాపూర్, వన్నెల్(బి)లో పలువురు బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి శనివారం పరామర్శించారు. నాగపూర్‌లో గ్రామానికి చెందిన సన్నీ కుటుంబాన్ని రాష్ట్ర కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి పరామర్శించారు. నందిపేట్ మండలంలోని పలు బాధిత కుటుంబాలలను బీఆర్‌ఎస్ నియోజక ఇన్‌చార్జి రాజేశ్వర్‌రెడ్డి, నాయకులు పరామర్శించారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.